RNI-TELTEL/2017/72695

14 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :221

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## టీఎస్పీఎస్సీ ప్రక్షాళన కోసం సడక్ బంద్

జాబితా విడుదల చేసిన విపక్షాల కమిటీ

సర్కారుపై నిరుద్యోగుల అసంతృప్తిని తెలపడమే లక్ష్యం

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు రాస్తారోకో

కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొనాలని రేవంత్ పిలుపు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయాలన్న డిమాండ్‌తో రేపు విపక్షాల ఆధ్వర్యంలో సడక్ బంద్ జరగనుంది. ప్రస్తుత బోర్డు చైర్మన్‌తో సహా టీఎస్పీఎస్సీ సభ్యులను తొలగించి , నిబంధనల ప్రకారం కొత్త సభ్యులని నియమించాలని రాజకీయ పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కమిషన్‌ను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని కోరుతున్నాయి. డీఎస్సీ పోస్టులను సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా 13,500 పోస్టులకు పెంచాలని, పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి పరీక్షలు రాసిన అభ్యర్థులకు మూడు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలన్న డిమాండ్లతో ఈ సడక్ బంద్ జరగనుంది. ఇటీవల బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలోఈ నిర్ణయాలు జరిగాయి. సమావేశానికి తెలంగాణ జనసమితి, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ, పీడీఎస్ యూ, ఎస్?ఎఫ్?ఐ పాల్గొన్నాయి. నిరుద్యోగల పక్షాలన జరిగే ఈ ఆందోళనలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు

### రాస్తారోకో పాయింట్స్

1. మహబూబ్ నగర్ - హైదరాబాద్ (మహబూబ్ నగర్, జడ్చర్ల, షాద్ నగర్, శంషాబాద్)
2. వరంగల్ - హైదరాబాద్ ( వరంగల్, స్టేషన్ ఘనపూర్, జనగాం, ఆలేరు, భువనగిరి, ఘట్ కేసర్)
3. రామగుండం - హైదరాబాద్ ( పెద్దపల్లి,కరీం నగర్, సిద్దిపేట, గజ్వేల్, శామీర్ పేట, తూం కుంట)
4. ఖమ్మం -హైదరాబాద్ (ఖమ్మం, కూసుమంచి, సూర్యాపేట, నక్రేకల్, నార్కట్ పల్లి, చిట్యాల, చౌటుప్పల్, హయత్ నగర్)

## బీఆర్ఎస్‌లోకి పొన్నాల..

జనగామ టికెట్ కేటాయించే చాన్స్ !

పల్లాకు ఈ సారి అవకాశం లేనట్టే

ఎల్లుండి కేసీఆర్ బీఫారం ఇచ్చే చాన్స్

నర్మ గర్భంగా పొన్నాల సమాధానం

వివరాలు 2లో..





## ప్రధాని మోదీకి రాఖీ కట్టిన మెక్సికో మహిళా రాజకీయవేత్త

- ఢిల్లీలో పీ20 సదస్సు
- పలు దేశాల పార్లమెంటు స్పీకర్లతో సమావేశం
- హాజరైన మెక్సికో సెనేట్ అధ్యక్షురాలు అనా లిలియా రివేరా
- మోదీలో సోదరుడ్ని చూసుకున్న విదేశీ నేత

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జీ20 దేశాల పార్లమెంటరీ స్పీకర్ల సదస్సు (పీ20) న్యూ ఢిల్లీలో నిర్వహిస్తున్నారు. ఇవాళ, రేపు ఢిల్లీలో జరిగే ఈ పీ20 సదస్సుకు ఢిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిలుస్తోంది. నేడు ఏర్పాటు చేసిన పలు సెషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీ20 సదస్సు వేదిక వద్ద ఆసక్తికర సన్నివేశం ఆవిష్కృతమైంది. ప్రధాని నరేంద్ర మోదీకి మెక్సికో సెనేట్ అధ్యక్షురాలు అనా లిలియా రివేరా రాఖీ కట్టారు. మోదీని ఓ సోదరుడిగా భావిస్తున్నట్టు తెలిపారు. ఓ విదేశీ రాజకీయవేత్త తనకు రాఖీ కట్టడం పట్ల మోదీ హర్షం వెలిబుచ్చారు. అనా లిలియా తలపై చేయి వేసి దీవించారు. భారత్-మెక్సికో సంబంధాలు మరింత సుహృద్భావ ధోరణి లో ముందుకెళ్లాలని అభిలషిస్తున్నట్టు తెలిపారు.



## ట్రంప్ వ్యాఖ్యలు సిగ్గు చేటు

- ఇజ్రాయెల్ పోరాట స్ఫూర్తిని కించపరిచేలా ఉందని వ్యాఖ్య
- ఇరాన్ మద్దతు గల ఉగ్రవాద సంస్థ హెజ్బొల్లాని ప్రశంసించిన ట్రంప్
- తాను అధ్యక్షుడిగా ఉంటే ఇజ్రాయెల్ పై దాడిని నిరోధించేవాడినని వెల్లడి

వివరాలు 2లో..

## ఈటల రాజేందర్ 50 చోట్ల పోటీ చేసినా పర్లేదు

- కేసీఆర్ వంద స్థానాల్లో ప్రచారం చేస్తారని చెప్పిన కేటీఆర్
- ఈసీ స్వతంత్రంగా పని చేస్తుందని కేసీఆర్ ఆశాభావం
- హుజూరాబాద్‌లోను బీఆర్ఎస్ గెలుస్తుందన్న కేటీఆర్
- షర్మిల 119 చోట్ల పోటీ చేసినా అభ్యంతరం లేదన్న మంత్రి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఆర్ఎస్‌కు గతంలోలా 88 సీట్లు రావచ్చునని, హుజూరాబాద్‌లోనూ తామే గెలుస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం మీడియాతో ఆయన పిచ్చాపాటిగా మాట్లాడారు. వచ్చే ఎన్నికల కోసం

వివరాలు 2లో..



## ఏపీ నుంచి తొలి వందే భారత్ స్లీపర్ రైలు



వివరాలు 2లో..

నరసాపురం-బెంగళూరు మధ్య నడిపే ప్రతిపాదన

త్వరలో దీనిపై స్పష్టత

సికింద్రాబాద్-పూణె మార్గంలోనూ వందేభారత్ స్లీపర్

## హైదరాబాద్ నుంచి వెళ్తుండగా వైఎస్ విజయమ్మకు తప్పిన ప్రమాదం!

కారు డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేయడంతో ఢీకొన్న కార్లు

దెబ్బతిన్న కారు వెనుక భాగం

ఫోన్ చేసి వివరాలు అడిగిన జగన్, షర్మిల



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తల్లి వైఎస్ విజయలక్ష్మికి ప్రమాదం తప్పింది. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఆమె కారులో ఒంగోలుకు బయల్దేరారు. మార్గమధ్యంలో సంతమాగులూరు వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. కారు డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేయడంతో వెనుక వేగంగా వస్తున్న కాన్వాయ్‌లోని కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి.

ఈ ప్రమాదంలో ఆమె ప్రయాణిస్తున్న కారు వెనుక భాగం దెబ్బతింది. అయితే ఈ ఘటనలో విజయమ్మకు, కారులో ప్రయాణిస్తున్న ఇతరులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. అనంతరం అదే కారులో ఆమె ఒంగోలుకు చేరుకున్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న తనయుడు జగన్, కూతురు షర్మిల ఆమెకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు.

## ఖాళీ చేసి వెళ్లిపోవాలంటూ గాజా ప్రజలకు ఇజ్రాయెల్ ఆదేశం

ఉత్తర గాజా ప్రజలకు 24 గంటల గడువు ఇచ్చిన ఇజ్రాయెల్

భూతల యుద్ధానికి సిద్ధమవుతున్న ఇజ్రాయెల్ సైన్యం

దీనివల్ల మానవ హననం ఏర్పడుతుందన్న ఐక్యరాజ్యసమితి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇజ్రాయెల్ భూఉపరితల యుద్ధానికి సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు గాజాపై వైమానిక, క్షిపణీ దాడులకే పరిమితం కాగా, భూమిపై నుంచి పూర్తి స్థాయి యుద్ధానికి ప్రణాళికలు రచించింది. ఇందులో భాగంగా ఉత్తర గాజా ప్రజలను ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇందుకు 24 గంటల గడువు పెట్టింది. ఉత్తర గాజాలో సుమారు 11 లక్షల మంది నివసిస్తున్నారు. గాజా స్ట్రిప్ జనాభాలో సగం మంది ఇక్కడే ఉంటారు. అయితే, ఇజ్రాయెల్ ఆదేశాల అమలు అసాధ్యంగా ఐక్యరాజ్యసమితి అధికార ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరగొచ్చన్న ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు గాజా స్ట్రిప్ పై తన దాడులకు మద్దతుగా కొన్ని ఆధారాలను అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, నాటో రక్షణ మంత్రులతో ఇజ్రాయెల్ పంచుకుంది. హమాస్ ఉగ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులు, పౌరుల మృతదేహాల ఫొటోలను చూపించింది. భూమిపై గాజా

వివరాలు 2లో..



# బీఆర్ఎస్‌లోకి పొన్నాల..

## జనగామ టికెట్ కేటాయించే చాన్స్ !

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన పీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్ చేరనున్నట్టు తెలుస్తోంది. ఆయనకు జనగామ టికెట్ ఇచ్చేందుకు కారు పార్టీ సిద్ధమైనట్టు తెలుస్తోంది. జనగామ కాంగ్రెస్ టికెట్ ఆశించిన పొన్నాల నిన్నటి వరకు తీవ్ర ప్రయత్నం చేశారు. ఢిల్లీ వెళ్లి ఏఐసీసీ అగ్రనేతలను కలిశారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీలకు 34 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఆశాజనకంగా కనిపించకపోవడంతో ఆయన ఇవాళ రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, నలభై ఐదేండ్ల పాటు పార్టీలో కొనసాగిన తాను ఈ రెండున్నరేండ్లుగా అనేక అవహేళన లు ఎదుర్కొన్నట్టు పేర్కొన్నారు. రాజీనామా అనంతరం మీడియాతో మాట్లాడిన
ఆయన తన రాజకీయ భవిష్యత్ అనేది ఎవరెవరో ఏదో ఊహిస్తారని దానికి తానేం సమాధానం చెప్పలేనంటూ దాటవేశారు. బీఆర్ఎస్ లో చేరుతున్నారా..? అని ప్రశ్నించంగా అది కూడా మీరే డిసైడ్ చేస్తారా..? అంటూ ఎదురు ప్రశ్నించడం గమనార్హం. తాను పదవుల కోసం రాజీనామా చేయలేదని చెప్పిన పొన్నాల.. జనగామ బరిలో ఉంటారా..? అన్న ప్రశ్నకు సమాధానాన్ని దాటవేశారు. ఇదిలా ఉండగా.. ఆయన బీఆర్ఎస్ లో చేరబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. జనగామ టికెట్ పై కారు పార్టీ నుంచి క్లారిటీ వచ్చిందని, బీఆర్ఎస్ నుంచి పోటీలో ఉంటారని తెలుస్తోంది.

జనగామ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కొనసాగుతున్నారు. నర్సాపూర్, గోషామహల్, జనగామ, నాంపల్లి స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. ఇక్కడి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డితోపాటు ఎమ్మెల్సీలు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి పోటీ పడ్డారు. దాదాపు పల్లా రాజేశ్వర్ రెడ్డికి టికెట్ కన్ఫర్మ్ అయినట్టు ప్రచారం జరిగింది. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి ఆర్టీసీ చైర్మన్ పదవిని ఇచ్చి సయోధ్య కుదుర్చింది గులాబీ పార్టీ అధినాయకత్వం. రెండు రోజుల క్రితం జనగామలో జరిగిన సమావేశంలో పల్లారాజేశ్వర్ రెడ్డి, ముత్తిరెడ్డి యాదగి రి రెడ్డి స్టేజీని కూడా షేర్ చేసుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని ఆలింగనం చేసుకున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ముత్తిరెడ్డికి పాదాభివందనం చేయడం విశేషం..

**టికెట్ రాదనే..**

పీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి.

కాంగ్రెస్ తరఫున జనగామ టికెట్ ఆశించిన పొన్నాల లక్ష్మయ్య తనకు రాదని, ఆ టికెట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ఇస్తారని నిర్ధారించుకున్న తర్వాతనే రాజీనామా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. సునీల్ కనుగోలు సర్వే సైతం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుస్తారని తెలిపిందని సమాచారం. ఈ నేపథ్యంలో పలు సెగ్మెంట్లలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఫ్లాష్ సర్వే చేయించారు. ఫలితాలు ఎలా వచ్చాయన్నది వెల్లడించలేదు. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్న పొన్నాల పార్టీకి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి టికెట్ పై బలమైన హామీ లభించిన తర్వాతే కాంగ్రెస్ ను వీడారని తెలుస్తోంది.

# ఈటల రాజేందర్ 50 చోట్ల పోటీ చేసినా పర్లేదు

- మొదటి పేజీ తరువాయి

సీఎం కేసీఆర్ వంద స్థానాల్లో ప్రచారం చేస్తారన్నారు. తాను గ్రేటర్ హైదరాబాద్, సిరిసిల్ల, కామారెడ్డిలలో ప్రచారం చేయనున్నట్లు చెప్పారు. తమ మేనిఫెస్టోలో రైతులు, మహిళలు, దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు, పెన్షనర్లకు పెద్ద పీట వేస్తామన్నారు. ఎన్నికల నిర్వహణలో ఈసీ స్వతంత్రంగానే పని చేస్తుందని భావిస్తున్నామన్నారు. ఇటీవల జరిగిన అధికారుల బదలీలను సాధారణ బదలీలుగా చూస్తామని చెప్పారు. కాంగ్రెస్ 2004, 2009 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్ని నిలబెట్టుకోలేదన్నారు. ఈటల రాజేందర్ హుజూరాబాద్‌తో పాటు కేసీఆర్‌పై పోటీ చేస్తానన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. ఈటల గజ్వేల్‌తో పాటు మరో యాభై చోట్ల పోటీ చేసినా తమకు అభ్యంతరం లేదన్నారు. షర్మిల 119 సీట్లలో పోటీ చేసినా, రాహుల్ గాంధీ, నరేంద్రమోదీ ఇక్కడకు వచ్చినా తమకు అభ్యంతరం లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు నలభై చోట్ల అభ్యర్థులే లేరన్నారు. అలాంటి కాంగ్రెస్ 70 సీట్లు గెలుస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్‌లో డబ్బులు పంచిన వారికే టిక్కెట్లు ఇస్తున్నారని ఆరోపించారు. కూకట్‌పల్లి టిక్కెట్ కోసం రూ.15 కోట్లు అడిగినట్లుగా తెలిసిందని, ఈ విషయమై ఓ కాంగ్రెస్ నేత తనతో చెప్పారన్నారు. కర్ణాటకలో అక్రమ డబ్బు జమ అవుతోందని, తరలించేందుకు సిద్ధంగా ఉన్న రూ.42 కోట్లు కాంగ్రెస్ కార్పోరేటర్ ఇంట్లో దొరికాయన్నారు. రూ.8 కోట్లు ఇప్పటికే కొడంగల్‌కు చేరినట్లుగా సమాచారం ఉందన్నారు.

# అవినీతిని అంతం చేస్తా డాక్టర్ అంజి యాదవ్





**నియోజకవర్గంలో యువత పాత్ర ఎంతో అవసరం**
**జరగబోయే సాధారణ ఎన్నికలలో అధికార పక్షానికి ప్రతిపక్షానికి యువత బుద్ధి చెప్పాలి**
**అంజన్న యువ సమ్మేళనంలో పోటెత్తిన యువత.**

**కోదాడ, :** కోదాడ నియోజకవర్గంలో యువత పాత్ర ఎంతో అవసరం జరగబోయే సాధన ఎన్నికలలో అధికార పక్షానికి ప్రతిపక్షానికి యువత బుద్ధి చెప్పాలి నియోజకవర్గంలో అవినీతిని అంతం చేస్తా అని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు శుక్రవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో డాక్టర్ అంజన్న యువ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ అంజి యాదవ్ పాల్గొని యువత సమస్యలను తెలుసుకొని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపుగా డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులు 16 వేల వరకు ఉన్నారని వారిని ప్రభుత్వం నోటిఫికేషన్ల రూపంలో మోసం చేస్తుందని,యువతకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని,నియోజకవర్గంలో అవినీతి రాజ్యం ఏలుతుందని అన్నారు.రాబోయే ఎన్నికలలో అధికార,ప్రతిపక్ష పార్టీలను ఓడించడానికి యువకులు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార,ప్రతిపక్ష పార్టీలను నిలదీయడానికి యువకులు సిద్ధంగా ఉన్నారని,కోదాడ రాజకీయ వ్యవస్థలో నూతన మార్పుకు యువత శ్రీకారం చుట్టాలని,అవినీతిని అంతమొతించడంలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు.అనంతరం పలువురు యువకులు మాట్లాడుతూ వారి సమస్యల గుర్చి ప్రస్తావిస్తూ కోదాడ అభివృద్ధి అనేది యువకుడు,వి ద్యావంతుడు,తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు డాక్టర్ అంజి యాదవ్ ద్వారానే సాధ్యమని మా యొక్క మద్దతు పూర్తిస్థాయిలో అంజి యాదవ్ కే ఉంటుందని,యువకులు అంజన్నని గెలిపించడంలో ప్రతి ఒక్కరు సైనికులా పనిచేస్తామని,రాజకీయాలలో ధన



ప్రభావానికి అడ్డుకట్ట వేసి నీతివంతమైన రాజకీయ వ్యవస్థకు తెర తీస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,గంధం సైదులు,బానోవత్ టాకూర్,చింతకుంట్ల సతీష్,నలమాద హరీష్,లక్ష్మణ్ యాదవ్,సురేందర్ చారి,కతిమాల వెంకన్న, తోకల మహేష్,మొక్క రమేష్,నియోజకవర్గంలో యువకులు,నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నిరుద్యోగ యువత బలహీన వర్గాల గొంతుకగా...





**కోదాడ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా**
**పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ను ఏకగ్రీవంగా ప్రతిపాదించినట్లు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు....**

**మునగాల, :** శుక్రవారం నాడు మునగాల మండల కేంద్రంలోని పబ్లిక్ స్కూల్లో జరిగిన బిసి. విద్యార్థి యువజన నిరుద్యోగ ఆత్మీయ సమ్మేళనం లో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో కోదాడ నియోజకవర్గ ఆరు మండలాల కు చెందిన విద్యార్థి నాయకులు నిరుద్యోగులు యువత పాల్గొని రాబోయే శాసనసభ ఎన్నికలలో బలహీనవర్గాల గొంతుకగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ను ఏకగ్రీవంగా ప్రతిపాదించినట్లు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో రామకృష్ణ యాదవ్ విద్యార్థి నిరుద్యోగ బలహీనవర్గాల సమస్యలపై పోరాడుతూ ఎటువంటి లాభా పేక్ష లేకుండా నిరంతరం బలహీనవర్గాల వారికి సామాజిక సేవ చేస్తూ ఉన్నారని నియోజకవర్గంలో విద్యార్థులు నిరుద్యోగులు ప్రజలు రామకృష్ణ యాదవ్ కు మద్దతు తెలపాలని అన్నారు యాదవ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బడుగుల నాగార్జున యాదవ్ మాట్లాడుతూ బీసీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని రాజ్యాధికారం రావాలంటే బర్లు, గొర్లు, చేపలు, ఉచిత పథకాలు కాదని, విద్య ద్వారానే రాజ్యాధికారం సాధ్యమైద్దని కోదాడ నియోజకవర్గ శాసనసభ పచ్చిపాల రామకృష్ణ యాదవ్ కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు నిరుద్యోగులు సమస్యలపై అసెంబ్లీలో గొంతు ఎత్తడానికి తాను విద్యార్థి సంఘాల నాయకులు నిరుద్యోగుల కోరిక మేరకు కోదాడ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని అన్నారు త్వరలో గడపగడపకు తిరిగి బలహీన వర్గాల వారికి ప్రతినిధిగా ఉంటానని ప్రతి సమస్యపై పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భాష్యం వంశి యాదవ్, బీసీ సేన రాష్ట్ర కార్యదర్శి మాగంటి వీరేందర్, మునగాల మండల బీసీ యువజన సంఘం అధ్యక్షుడు బత్తుల కిరణ్, చిలుకూరు మండలం యువజన అధ్యక్షుడు నరేష్ చారి, విద్యార్థి నాయకులు అలవాల నరేష్ గౌడ్, దొంతగాని నాగేశ్వరరావు, సురగని పరుశురాం, నవీన్ సతీష్, గడ్డం లక్ష్మీనారాయణ, మండవ శ్రీను ,రాంబాబు, శంకర్, సతీష్, జనార్ధన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ చేసి వెళ్లిపోవాలంటూ గాజా ప్రజలకు ఇజ్రాయెల్ ఆదేశం

- మొదటి పేజీ తరువాయి

అన్నదే లేకుండా చేస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించడం తెలిసిందే. ఇజ్రాయెల్ కు చెందిన 150 మందిని బందీలుగా చేసుకున్న హమాస్, దాడులు ఆపకపోతే వారిని అంతం చేస్తామని హెచ్చరించడం తెలిసిందే. బందీలను విడిచి పెట్టేవరకు గాజా నిర్బంధాన్ని ఉపసంహరించేది లేదని ఇజ్రాయెల్ తేల్చి చెప్పింది. గాజా, లెబనాన్ పై దాడుల్లో భాగంగా ఇజ్రాయెల్ వైట్ ఫాస్ఫరస్ మందుగుండు వినియోగిస్తోందని హ్యూమన్ రైట్స్ వాచ్ అనే సంస్థ ఆరోపించింది. దీనివల్ల పౌరులకు తీవ్రమైన, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేసింది. వైట్ ఫాస్ఫరస్ ను వినియోగించడాన్ని ఇజ్రాయెల్ సైన్యం ధ్రువీకరించలేదు.

## ట్రంప్ వ్యాఖ్యలు సిగ్గు చేటు

– అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల పట్ల ఇజ్రాయెల్ సీరియస్ గా స్పందించింది. ఇరాన్ మద్దతుగల హిజ్బుల్లా మిలిటెంట్ గ్రూప్ ను ప్రశంసిస్తూ, అదే సమయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును విమర్శించడం సిగ్గుచేటని ఇజ్రాయెల్ వ్యాఖ్యానించింది. "అమెరికా మాజీ అధ్యక్షుడైన వ్యక్తి ఇజ్రాయెల్ పౌరులు, పోరాట యోధుల స్ఫూర్తిని కించపరిచేలా, ప్రచారానికి ఊతమిచ్చేలా మాట్లాడడం సిగ్గు చేటు" అని ఇజ్రాయెల్ కమ్యూనికేషన్ల మంత్రి ష్లోమో పేర్కొన్నారు. బుధవారం వెస్ట్ పామ్ బీచ్ లో జరిగిన ర్యాలీలో భాగంగా ట్రంప్ ఇజ్రాయెల్ ను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇజ్రాయెల్ బలహీనతలను బహిరంగ పరిచినందుకు అమెరికా, ఇజ్రాయెల్ అధికారులను ఆయన విమర్శించారు. ఇది హిజ్బుల్లాను దాడులకు ప్రేరేపించినట్టు ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ శత్రువుగా భావించే హిజ్బుల్లా నేతలను ఎంతో స్మార్ట్ గా అభివర్ణించారు. "నెతన్యాహు భంగపడ్డారు. అయన సన్నద్ధంగా లేరు. ఇజ్రాయెల్ సన్నద్ధంగా లేదు" అని పేర్కొన్నారు. తాను అధ్యక్షుడిగా ఉండి ఉంటే, ఇజ్రాయెల్ పై ఉగ్రదాడిని ముందుగానే పసిగట్టి, నిరోధించేవాడినన్నారు.
ట్రంప్ వ్యాఖ్యలు ప్రమాదకరంగా, అర్థంలేనివిగా ఉన్నాయని వైట్ హౌస్ డిప్యూటీ సెక్రటరీ ఆండ్ర్యూ బేట్స్ పేర్కొన్నారు. ఇరాన్ మద్దతుగల ఉగ్రవాద సంస్థని స్మార్ట్ గా ఏ అమెరికన్ అయినా పేర్కొనడం మతిలేని చర్యగా వ్యాఖ్యానించారు. రిపబ్లికన్ పార్టీలోని ట్రంప్ వ్యతిరేకులు సైతం ఆయన వ్యాఖ్యలను తప్పుబడుతుండడం గమనార్హం.

# ఏపీ నుంచి తొలి వందే భారత్ స్లీపర్ రైలు

**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల నుం చి వందే భారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్క నున్నాయి. ఏపీలో ని నరసాపురం నుంచి బెంగళూరు మధ్య త్వరలో వందే భారత్ స్లీపర్ రైలు నడిపే ప్రతిపాదన ఉన్నట్టు విజయవాడ డీఆర్ఎం నరేంద్ర పాటిల్ వెల్లడిం చారు. ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పలు వందే భారత్ రైళ్లు (సిట్టింగ్) నడుస్తుండడం, వాటికి ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ వస్తుండడం చూస్తూనే ఉన్నాం. విశాఖ–సికింద్రాబాద్, సికింద్రాబాద్–తిరుపతి, విజయవాడ–చెన్నై, కాచిగూడ–యశ్వంత్ పూర్ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. దీంతో స్లీపర్ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వే శాఖ సుముఖంగా ఉంది. ఇందులో భాగంగా వందే భారత్ స్లీపర్ తొలి రైలును ఏపీలోని నరసాపురం నుంచి బెంగళూరుకు నడిపేందుకు అధికారులు ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిసింది. కాకపోతే వయా ఒంగోలు నుంచా? లేక గుంటూరు నుంచి నడపాలా? అన్నది ఇంకా నిర్ణయించలేదని నరేంద్ర పాటిల్ తెలిపారు. 10 గంటల్లో ఈ రైలు బెంగళూరు చేరుకుంటుందన్నారు. మరోవైపు సికింద్రాబాద్–పూణె మధ్య మరో స్లీపర్ వందేభార్ రైలు సర్వీసు నడిపే ప్రతిపాదన ఉంది. వందేభారత్ స్లీపర్ కోచ్ లో ఎన్నో సదుపాయాలు ఉండనున్నాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఇటీవలే రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్ షేర్ చేయడం తెలిసిందే. ఒక రైలులో 857 బెర్తులు ఉంటాయి. ఇందులో ప్రయాణికులకు 823 బెర్త్ లు కేటాయించనున్నారు. వందేభారత్ తొలి స్లీపర్ రైలును తన నియోజకవర్గమైన నరసాపురం నుంచి ప్రారంభిస్తున్నందుకు ఎంపీ రఘురామకృష్ణరాజు సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు గాను రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్, రైల్వే అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం
- జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు
- జిల్లాలో 152 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించాం
- అన్ని పోలింగ్ కేంద్రాలకు,రాజకీయ పక్షాల కు ఓటరు జాబితాలు పంపించాం
- 80 సంవత్సరాలు దాటిన వారికి దరఖాస్తు చేసుకుంటే ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం
- ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు 28 మోడల్ కోడ్ కండక్ట్ టీములు,
- 12 ఎఫ్ ఎస్ టి, 8 ఈఎస్ టిమ్ ల తోపాటు జిల్లా స్థాయిలో ఎంసీఎంటి టీములు
- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి...




**కోదాడ :** జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా జిల్లా ఎన్నికల యంత్రాంగం నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు శుక్రవారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ రెవెన్యూ శాఖలతోపాటు మోడల్ కోడ్ కండక్ట్ టీములు ఎఫ్ ఎస్ టి ఎస్ టి టీములకు జిల్లా ఇన్చార్జి ఎస్పీ నాగేశ్వరరావు తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు పూర్తి పారదర్శకంగా బాధ్యతాయుతంగా ఎన్నికల విధుల్లో పాల్గొనాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు గత నాలుగు నెలల నుండి జిల్లా యంత్రాంగం ఎన్నికలకు సిద్ధమైందన్నారు ఓటరు జాబితాల తయారీ తోపాటు గతంలో జిల్లాలో 1168 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఓటర్ జనాభా ప్రాతిపదికన ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో 1201 పోలింగ్ కేంద్రాల కు పెంచామన్నారు ఓటర్ జాబితాలను ప్రచురించి రాజకీయ పక్షాలకు పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేశామన్నారు రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవో జిల్లా స్థాయిలో కలెక్టర్ పర్యవేక్షణలో ఎన్నికలు సజావుగా సాగేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైందన్నారు. జిల్లాలో 152 సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు ఇక్కడ ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు వనరులబిలిటీ మ్యాపింగ్ తోపాటు అన్ని రకాల నిఘాలు ఏర్పాటు చేశామన్నారు 80 సంవత్సరాలు దాటిన,డిజిఎబి లిటి ఉన్న ఓటర్లు తాము ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు రాలేమని దరఖాస్తు చేసుకుంటే ఎన్నికల సిబ్బంది ఇంటికి వచ్చి బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు కోదాడ సరిహద్దులో అంతరాష్ట్ర చెక్పోస్ట్ ఉన్నందున ఎన్నికలు సజావుగా జరిగేందుకు గట్టి నిఘాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ ప్రకాష్ ,తాసిల్దారులు, సిఐలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన మండలం ఏర్పరచినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు

- రైతు సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ బండారు నరసింహారెడ్డి



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో జిల్లా రైతు సంక్షేమ సంఘం కన్వీనర్ బండారు నరసింహారెడ్డి మాట్లాడుతూ మత్యాద్రి వేములకొండ ఆరూరు పేరున నూతన మండలంగా ప్రకటించినందుకు ఎమ్మెల్యే పైల్లా శేఖర్ రెడ్డికి అరూరు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన మండలము ఏర్పాటు చేయడం వలన చుట్టుపక్కల 12 గ్రామాల ప్రజలు బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని.
నూతన మండలం వలన దాదాపు వెయ్యి మంది వరకు కొత్తగా ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అన్నారు.
టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టింది మంచిగానే ఉన్నది కానీ కొన్ని వెసులుబాటు సౌకర్యాలు అందులో పొందుపరచాలని.
కొన్ని ఆప్షన్లు రైతులకు అందుబాటులో ఉండే విధంగా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు .

# పోచంపల్లి కో ఆపరేటివ్ బ్యాంక్ కు మరో 2 జాతీయ అవార్డులు

- 750 కోట్ల డిపాజిట్ల సైజులో పోచంపల్లి బ్యాంక్ 2 జాతీయ అవార్డులు
- ఖాతాదారులకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందిస్తాం
- కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా మెరుగైన సేవలు అందించడమే పోచంపల్లి బ్యాంకు లక్ష్యం
- పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం,
- సీఐఓ సీత శ్రీనివాస్




**వలిగొండ శుభ తెలంగాణ :** కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా మెరుగైన సేవలు అందించడమే పోచంపల్లి బ్యాంకు లక్ష్యం అని పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం,సీఐఓ సీత శ్రీనివాస్ అన్నారు. పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 2022-23 ఆర్థిక సంవత్సరానికి మరో 2 జాతీయ అవార్డులు గెలుపొందినట్లు బ్యాంక్ చైర్మన్ కర్నాటి బాలసుబ్రమణ్యం, సీఐఓ సీత శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 12వ తేదీన గోవాలో జరిగిన జాతీయ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనంలో 750 కోట్ల డిపాజిట్ల సైజులో పోచంపల్లి బ్యాంక్ 2 జాతీయ అవార్డులు గెలుపొందినదని అవి
1. ఉత్తమ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు
2. బెస్ట్ ఈ పేమెంట్ ఇన్నిటిటివ్
ఈ అవార్డులను రిజర్వు బ్యాంకు మాజీ చీఫ్ జనరల్ మేనేజర్ రత్నాకర్ దేవ్ల చేతుల మీదుగా చైర్మన్,పాలక మండలి అందుకున్నట్లు తెలిపారు. మొత్తంగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను బ్యాంక్ 5 జాతీయ అవార్డులు గెలుపొందినట్లు, ఈ అవార్డులు గెలుపొందుటకు ముఖ్య కారణము ఖాతాదారులు బ్యాంక్ పై కనబరిచిన విశ్వాసం, సిబ్బంది నిబద్ధతో పని చేయడం వలన సాధ్యపడినట్లు తెలిపినారు. ఖాతాదారులకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందజేయునున్నట్లు తెలిపారు.
ఈ నెల 18వ తేదీన ఎల్ బి నగర్ పట్టణంలో నవంబరు మాసములో హయత్ నగర్ పట్టణంలో బ్యాంక్ నూతన శాఖలు ప్రారంభించనున్నట్లు, వచ్చే సంవత్సరంలో మరిన్ని శాఖలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ అవార్డులను బ్యాంక్ చైర్మన్, సిఇఓ లతో పాటు వైస్ చైర్మన్ సూరేపల్లి రమేశ్, డైరెక్టర్లు సీత దామోదర్, బోగ విజయ్ కుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మినారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్ తదితరులు అందుకున్నారు. బ్యాంకు ఈ విధంగా ప్రతి సంవత్సరం అవార్డులను గెలుపొందడం పట్ల బ్యాంకు వివిధ శాఖల ఖాతాదారులు, వాటాదారులు బ్యాంకు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# ముర్రుపాలు పిల్లలకు ఎంతో మేలు.

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలలో ముఖ్యమైన ముర్రిపాలు రెండు సంవత్సరాలలోపు తాపీయాలని ఆశా కార్యకర్తలు తల్లులకు వివరించాలని గూడూరు మండలం భూపతి పేట రైతు వేదికలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అంబరీష తెలిపారు. తీగళవేణి ఆశ కార్యకర్తలకు శిశు సంరక్షణలో తల్లులు ప్రతి శిశువు పట్ల జాగ్రత్తగా ఉండి పుట్టిన పిల్లవారికి రెండు సంవత్సరాలు లోపు ఇతర ఏ ఆహార పదార్థాలు తీసుకోవద్దని కేవలం తల్లిపాలు మాత్రమే ఆశ కార్యకర్తలు తల్లులకు తెలపాలని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో 30 సంవత్సరాలకు పైపడి ఉన్నవారికి మధుమేహం,బి.పి వ్యాధులు ఉన్నవారు ఈనెల 9 తారీకు నుండి 13 తారీకు ఐదు రోజుల శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరిగిందని జిల్లా అధికారి కార్యక్రమంలో తెలుపుతూ ప్రతి ఒక్కరు బాధ్యతలు నిర్వర్తించి కలిసి పని చేయాలని వైద్యులకు తెలిపారు. డాక్టర్ యమునా సిహెచ్ఓ కృష్ణ అర్జునరావు, ఎస్ యు ఓ శ్రీనివాస్,, హెచ్ ఈ వో లోక్యనాయక్, హెచ్ వి హేమలత తదితరులు ఉన్నారు.

# భువనగిరి ఖిల్లా పై కాషాయ జెండా ఎగరడం ఖాయం

- పి.వి. శ్యామ్ సుందర్ రావు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సోము వీర్రాజు



**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో బిజెపి నాయకులు పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అవినీతిలో అప్పుల్లో నంబర్ వన్ గా చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు, జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీరరాజు ముఖ్య అతిథులుగా హాజరై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు అభివృద్ధి ముసుగులో రాష్ట్ర సంపదను కల్వకుంట్ల కుటుంబ సభ్యులకు ధారాదత్తం చేశారని ధ్వజమెత్తారు,బీజేపీ మండల అధ్యక్షుడు నాగెల్లి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బీజేపీ మండలస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు,ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో సీఎం కేసీఆర్ అసమర్థ, అవినీతి పాలన పట్ల ప్రజలు విసుగు చెందారన్నారు. నీళ్లు,నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల పేరుతో నిధులను వెనకేసుకున్న కేసీఆర్, ఉద్యోగాల భర్తీ చేయకుండా తన కుటుంబ సభ్యులకు మాత్రం రాజకీయ ఉద్యోగాలు ఇప్పించుకున్నారని మండిపడ్డారు రాష్టంలో అమలవుతున్న ప్రతిపథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు భువనగిరి ఖిల్లా పై కాషాయ జెండా ఎగరడానికి ప్రతి ఒక్కరు కంకల బద్దులై పని చేయాలని అన్నారురానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ క్యాడర్ గ్రౌండ్ లెవల్ లో గట్టిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకంలో కేంద్రం వాటా వుంది అని అన్నారు,అదేవిధంగా ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావుహాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి నియోజక వర్గంలో గెలవడానికి ప్రతి ఒక్క కార్యకర్త ఇంటి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం పతకాలు వివరించాలని అన్నారుప్రతి ఇంటిలో కేంద్రం నుండి అందే పతకాల్లో ఎదో ఒకటి పథకం అందుతుంది అని అన్నారు,గ్రామాల్లో అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు కేంద్రం నుండి అందుతున్నాయని అన్నారు,కేంద్ర నిధులు రాష్ట్ర నిదులుగా కేసిఆర్ ప్రభుత్వం చెప్పుకుంటుంది అని అన్నారు ఆయుష్మన్ భారత్,విశ్వకర్మ యోజన,వుజ్వల పతకాలు ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని అన్నారు,ఈకార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి శ్రీకాంత్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, సీ ఏన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్ర శేకర్,పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య,అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, ఎల్బి నగర్ ప్రభారి అసిరెడ్డి రాజ శేఖర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ షీలోజు శ్రీరాములు, భచ్చు శ్రీనివాస్,కనతల అశోక్ రెడ్డి, బందరపు రాములు,స్థానిక ఉప సర్పంచ్ మైసోల్ల మత్యగిరి,మండల ప్రధాన కార్యదర్శులు మారోజు అనిల్ కుమార్, వెలిమినేటి వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు బోడిగే ఆనంద్,దయ్యాల వెంకటేష్,పోలు నాగయ్య గౌడ్, అంతటి పాండు, మైసోల్ల మత్యగిరి,రెగూరి అమరెందర్, బుంగమట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలు.

- నూనవత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజల్లోకి ఈ పథకాలు ప్రయోజనాలు ప్రజలకు మేలు జరగబోయే విషయాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ నాయక్ దామరంచ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ నినాదంతో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం మొదలుపెట్టారు. ప్రచారంలో గ్యారెంటీ పథకాలు ప్రజలందరికీ అర్థమయ్యే రీతిలో రమేష్ నాయక్ తెలుపుతూ ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పాలన రావాలని కోరుతున్నారని రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీ గెలిపించే దిశగా అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చంటి స్వామి, దామరవంచ సీనియర్ నాయకులు రాజిరెడ్డి, దామరవంచ ఎంపిటిసి స్వాతి రవి నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాలు నాయక్, దామరవంచ గ్రామ పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటరెడ్డి, టౌన్ అధ్యక్షులు రాసమల్ల. యాకయ్య, పొన్నం మల్లేష్ నూనవత్ వీరన్న, వాంకుడోత్ బిక్కు,యాదగిరి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చాక చెప్తా.. మంత్రి మల్లారెడ్డికి మైనంపల్లి వార్నింగ్..



**మేడ్చల్, అక్టోబర్ 13,(శుభ తెలంగాణ)** మేడ్చల్ నియోజకవర్గాన్ని మంత్రి మల్లారెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి చెరువులు, కుంటలను కబ్జా చేశారని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆరోపించారు.మెడికల్ కాలేజీ పేరుతో ఒక కాలేజీ స్టాఫ్?ను మరో కాలేజీలో చూపుతూ అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆయన నిర్వహిస్తున్న మెడికల్ కళాశాలపై పూర్తి దర్యాప్తు చేపట్టి మూసివేస్తామని హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ లో కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ భరోసా కార్యక్రమంలో మైనంపల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, ఉద్యమకారులకు విలువ లేదన్నారు మైనంపల్లి హన్మంతరావు. తాను తన కొడుకు కోసం పార్టీ మారలేదని స్పష్టం చేశారు. తాను ముక్కు సూటి మనిషినని.బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కూడా ప్రశ్నించానని గుర్తు చేశారు.సీఎం కేసీఆర్ సూచన మేరకే తన కొడుకు రోహిత్ ను రాజకీయాల్లోకి తీసుకు వచ్చానని చెప్పారు.కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే.. కేసీఆర్ గద్దెనెక్కి కూర్చున్నారని మండిపడ్డారు.ప్రజల కష్టనష్టాలు తెలిసిన వారినే ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అభిప్రాయపడ్డారు.

# అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరామర్శ

- కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట వెంకన్న

**శుభ తెలంగాణ :** ఈరోజు నెల్లికుదురు మండలంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట వెంకన్న పరమాశించడం జరిగినది మదనతుర్తి గ్రామంలో పర్వత యాకన్న కుటుంబాన్ని మరియు దుర్గ భవాని తండా గ్రామపంచాయతీలో బగ్నతండకు చెందిన భూక్య శంకర్ కుటుంబాన్ని ఓదార్చడం జరిగినది ఇందులో నెల్లికుదురు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సల్లు పూర్ణచందర్ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొక్కు జగ్జీవన్ నెల్లికుదురు మండలమైనార్టీ నాయకులు ఎండి మౌలానా మరియు మదనతుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు పయ్యావుల బిక్షం కిసాన్ అధ్యక్షులు కాంగ్రెస్ పర్వత జగదీష్ దుర్గ భవాని తండా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య శ్రీను మరియు రైతులు భూక్య రవి భూక్య మంగ్య రఘురాం తదితరులు పాల్గొన్నారు



# బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక చిహ్నాం... తొమ్మిది రోజుల పూల సంబరం

- తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ
- బంధాలను, అనుబంధాలను ఐక్యం చేసే పండుగ
- ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని చందన పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చందన పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక .బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఇదో పూల పండుగ ప్రకృతిని పూజించే పండుగ, తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని అన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే పూల ఉత్సవం బతుకమ్మ పండుగ అని ఇది ఆడపడుచులకే ప్రత్యేకమైన పండుగని అన్నారు. బతుకమ్మల్లో ఉపయోగించే తంగేడు పూలలో ఔషధ గుణాలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మను చెరువులో వదలటం వలన ఆపుష్పాలు నీటిని శుద్ధి చేస్తాయని విద్యార్థులకు తెలిపారు. ప్రకృతి సిద్ధంగా లభించే పూలతో పూజ చేసే సాంప్రదాయం ప్రపంచంలో ఏ దేశంలో లేదని, ఈ పండుగ మన భారతదేశంలోని తెలంగాణకే సొంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు కే స్వప్న, నర్మదా, పద్మ, రేణుక ,జి స్వప్న ,గీత, అర్చన, జగదీశ్వరి ,కవిత, స్రవంతి, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

# పాలకుర్తిలో ఎర్రబెల్లికి ఓటమి రుచి చూపించడం తథ్యం...



- బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరిన చీకటాయపాలెం గ్రామస్తులు...
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి.

**నిమహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**పాలకుర్తిలో ఎర్రబెల్లికి ఓటమి రుచిచూపడం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూర్ మండలం చీకటయపాలెం గ్రామానికి చెందిన 30 మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు, పిసిసి నాయకులు నిరంజన్ రెడ్డి ,తొర్రూర్ మండల అధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ప్రచార ఆర్బాటల తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బందు మైనార్టీ బందు వంటి పథకాలు పార్టీ లీడర్లకి తప్ప వాటి వల్ల పేదలకు న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. అధికార పార్టీలు భయభ్రాంతులకు గురిచేస్తే భయపడకండి మీకు అండగా మేమున్నామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారు పులి రామచంద్రు, తండ యాకయ్య, నిమ్మల వెంకన్న, కొండ దర్గయ్య, సోమల్లు, ఐలయ్య, లింగయ్య, శ్రీను, బండి హరీష్ ,అఖిల్, ఉడుత వేణు, సైదులు, సంజీవ, ఇమ్ములు, ఖతాలు, నరసయ్య, వెంకటరత్నం, పులి రాములు, మండల పార్టీ, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండగ బతుకమ్మ ఆట, పాట, మాట కార్యక్రమం

బతుకమ్మ పండుగ మాత్రమే కాదు బహుజన తెలంగాణ మహిళా ఉద్యమం....



**శుభ తెలంగాణ :**ఈ ఏడు బహుజన బతుకమ్మ మద్యపానం వ్యతిరేకం గా పూలు చేస్తున్న కవాతు గా ప్రకృతి కూడ పెరిగిన మద్యం వినియోగాన్ని తట్టుకోలేక పోతున్నదనే విషయాన్ని బహుజన బతుకమ్మ సమాజం లో తీసుకొని వస్తున్నదని ఆ సందర్భంగా ఈ నెల 19 న సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు బమ్మెర గ్రామం, పాలకుర్తి మండలం లో అరుణో దయ విమలక్క సారద్యం లో జరిగే బహుజన బతుకమ్మ పండగ బతుకమ్మ ఆట, పాట, మాట కార్యక్రమం లో అందరు పాల్గొని విజయవంతం చేయాలనీ హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ కోరారు.

బమ్మెర గ్రామం లో శుక్రవారం ఉదయం ఆయన గ్రామం లోని మహిళలు, యువత తో కలసి బహుజన బతుకమ్మ గోడ పత్రిక ను విడుదల చేసారు. బమ్మెర గ్రామం మన తెలంగాణ లో అతి పెద్ద సాహిత్య చరిత్ర కలి గిన ప్రదేశం అని ఇక్కడ బహుజన బతుకమ్మ అడటం ఒక అదృష్టం గా భావించి రాష్ట్ర వ్యాప్తంగా సాహిత్య అభిమానులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ సాదిక్ అలీ కోరారు. ఈ కార్యక్రమం లో నవీన్ శర్మ, బొబ్బల శ్రీనివాస్, సోమ సత్యం, భుజంగం, గ్రామ మహిళా సంఘము సభ్యులు పాల్గొన్నారు.

## బి అర్ ఎస్ లోకి తొర్రూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు దారం ప్రసాద్



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ వ్యాపారి, తొర్రూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు దారం ప్రసాద్ ఈ రోజు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో పర్వత గిరిలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు.

పాలకుర్తి నియోజకవర్గ బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ప్రసాద్ అన్నారు. పార్టీ కో ప్రసాద్ కు తగిన గుర్తింపు, గౌరవం ఇస్తామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో తొర్రూరు జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలగం శ్రీనివాస్, నడిగడ్డ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బంధన్ పల్లి నేత...

రాయపర్తి మండలం బంధన్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు పకిడే రతన్ మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో పర్వతగిరి లో బి అర్ ఎస్ పార్టీలో చేరారు.

ఆ గ్రామ పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్, ఉప సర్పంచ్, ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం





**ఎస్ జీ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి**

**నిమహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని ఎస్ జీ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు.

ఎస్ జీ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 67 రాష్ట్రస్థాయి 17, 19 ఏళ్ల బాల, బాలికల రగ్బీ పోటీలు బుధవారం డివిజన్ కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాల,యతి రాజారావు పార్కులో ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 10 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ....

రగ్బీ క్రీడలో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఈ క్రీడకు ఆదరణ పెరిగిందని తెలిపారు. రగ్బీ క్రీడలో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. అన్ని రకాల క్రీడలకు అనుకూలంగా ఉండేలా ప్రతి పల్లెల్లోనూ కోట్లాది రూపాయలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేలా ప్రభుత్వం చేస్తున్న కృషి మరువలేనిదన్నారు.

ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగానికి అధిక ప్రాధాన్యమిస్తోందని అన్నారు. క్రీడాకారులు కూడా మరింతగా రాణించాలని కోరారు. క్రీడాకారులు ఆయా క్రీడల్లో రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తేవాలన్నదే కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శారీరక దారుఢ్యానికీ దోహదం చేస్తాయని అన్నారు. ఈ క్రీడా పోటీల్లో 600 మంది క్రీడాకారులు 30 మంది టెక్నికల్ ఆఫీసల్,100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,క్రీడా కన్వీనర్ చెడుపెల్లి ఐలయ్య, రాష్ట్ర పరిశీలకులు యూనఫ్ ఖాన్, బిస్మన్న,రమేష్,శ్రీనివాస్, పేట టీఎస్ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్,సునీల్,రేమో శ్రీనివాస్, మైలా మాధవి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## సమత డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా తోరూర్,
డివిజన్ కేంద్రంలోని సమత ఎడ్యుకేషనల్ సొసైటీ, మరియు ఎన్ఎస్ఎస్, అధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక చోట గలారి విద్యార్థినులు కళాశాల ఉపాధ్యాయురాలు అడిపాడి సందడి చేశారు. బతుకమ్మ పాటలతో ఆటలు ఆడి పాటలు పాడారు. కళాశాల ప్రాంగణంలో పుష్పవనంగా అవిష్కృతమైంది. అనంతరం బతుకమ్మలనం సమీప నీటి చెరువులో నిమజ్జానం చేశారు. ఈ సంధర్భంగా కళాశాల కరస్పాండెంట్ కోట. రఘునాథరెడ్డి గారు డైరెక్టరీ డాంరెడ్డి గారు, నరిసింహా రెడ్డి గారు. బతకమ్మ ప్రకృతి పండగ అని సాంస్కృతిక సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. వెంకన్న గారు ప్రేమ, స్నేహం బంధుత్వం ఆప్యాయత భక్తి భావనలు బతుకమ్మ పండుగలో ఇమడీకృతమై ఉంటాయని మట్లాడారు. జూనియర్ కళాశాలు ప్రిన్సిపాల్ %జీ%. రవీందర్ , ప్రపంచంలో పూల పండుగ జరుపుకునే రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. ఈ కార్య క్రమములో ఒకేషనల్, మరియు పారా మెడికల్ అన్సిపాల్స్ , చంద్రభాను, నవీన్ రెడ్డి , మరియు సమత కళాశాలల అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, రామకృష్ణ తదితరులు పాల్గున్నారు....

## దయన్నకు మద్దతుగా తొర్రూరు పట్టణ సునార్ స్వర్ణకారులు

- 5 గుంటల స్థలం, అందులో భవన నిర్మాణానికి రూ.15 లక్షల నిధులు ప్రకటించిన మంత్రి





**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ సునార్ స్వర్ణకారులు తమ మద్దతు ప్రకటించారు. కాగా సునార్ స్వర్ణకారుల కు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5 గంటల స్థలంతో పాటు, రూ.15 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూనార్ స్వర్ణకారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

బి అర్ ఎస్ లోకి కాంగ్రెస్ కు చెందిన గుర్తూరు గ్రామ ఉప సర్పంచ్ పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం గుర్తూరు గ్రామ ఉప సర్పంచ్, కాంగ్రెస్ కు చెందిన ఆవుల సుజాత రవికుమార్, కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఈదునూరి మధు లు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బి అర్ ఎస్ పార్టీ లో కి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు.

## రైతు సేవ బాంధవుడు కాకిరాల హరిప్రసాద్

**నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్**

**కాకిరాల హరి ప్రసాద్ ను సన్మానించిన హై కోర్ట్ అడ్వకేట్ మిట్ట కోల వెంకటరామరరావు**



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**తొర్రూర్ డివిజన్ శుక్రవారం నాడు స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా,అధ్యక్షులు మంగళ పెల్లి హుసేన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది మిట్టకోలా వెంకట రామారావు, కమిటీ సభ్యుల చేతుల మీదుగా ఉత్తమ రైతుసేవ అవార్డును అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ కాలంలో ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ సాధించడానికి కీలకపాత్రను పోషించడంతోపాటు, ప్రస్తుతం ఎంతో మంది రైతులకు చేయూతనిస్తూ పార్టీలకు అతీతంగా కులాలకు అతీతంగా సేవ చేస్తున్నందుకు ఈ అవార్డు ఇవ్వడం జరిగిందని అన్నారు, ఇంకా ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ గొల్లపల్లి మహేష్, జిల్లా వీరస్వామి, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల రమేష్, మండల కమిటీ సభ్యులు శ్రీకాంత్ చంటి,యాకయ్య,నగేష్,వేర్పుల మహేష్, డివిజన్ కమిటీ మెంబర్ కోతాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు,

## గుర్తూరులో కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలు

ఝాన్సీ రెడ్డి మెజార్టీ ఖాయమన్న గ్రామ ప్రజలు



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**తొర్రూరు మండలం గుర్తురు గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల రంగయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి భారీ చేరికలు బిఆర్ఎస్ పార్టీ గ్రామఉప సర్పంచ్ ఆవుల సుజాత రవికుమార్, మాజీ సర్పంచ్ కూతురు అహల్య మన్మోహన్ రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కూతురు మోహన్ రెడ్డి పూసాల సాయిబ్రహ్మాచారి బిఆర్ఎస్ నుండి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మేరుగు మల్లేశం గౌడ్ గుర్తురు మాజి సర్పంచ్ ,దేవరకొండ శ్రీనివాసు, , ఏర్పుల బిక్షపతి, రెండో వార్డు సభ్యులు పెంట సుధాకర్ బీసీ సెల్ అధ్యక్షులు పిల్లి ఐలయ్య, గుడివాడ సోమన్న, కిసాన్ సెల్ అధ్యక్షులు, ఉమ్మగాని ప్రవీణ్ గౌడ్ గర్తురు గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల చింటూ , ఏర్పుల సాగర్, సహాయ కార్యదర్శి సింగారం దయాకర్, సీనియర్ నాయకులు ఉమ్మ గాని బిక్షం , గుద్దేటి సత్యనారాయణ, పెంతల రమాకాంత్ రెడ్డి , రావుల మురళి,ముత్యం అన్వేష్ గౌడ్ ,పంజాల మురళి, సోమరపు రాజు , రక్షిత్, తదితరులు పాల్గొన్నారు

## వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ నగదు.



**శుభ తెలంగాణ :**గూడూరు మండలం భూపతి పేట చెక్ పోస్ట్ వద్ద గూడూరు పోలీసులు తనిఖీ చేస్తుండగా మారుతి ఈకో వాహనంలో 1లక్ష 10వేల రూపాయలు సీతారాం డ్రైవర్ దగ్గర తనిఖీ చేస్తుండగా దొరికాయని సరైన పత్రాలు లేని కారణంగా అట్టి నగదును సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ రానా ప్రతాప్ తెలిపారు. వాహనాల గుండా ఎవరైనా నగదును తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని 50 వేల కు మించి ఉండరాదని ఎస్సై లు రాణా ప్రతాప్, వంశీధర్ లు తెలిపారు.

# ట్రినిటీ స్కూల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

- బతుకమ్మ పండుగ ఐక్యతకు నిదర్శనం
- మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల పట్టణ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలను పాఠశాల విద్యార్థులు ,తల్లిదండ్రులు, పుర ప్రజలతో కలిసి బస్ స్టాప్ పక్కన ఉన్నటువంటి ఖాళీ స్థలంలో
ట్రినిటీ స్కూల్ యాజమాన్యం బతుకమ్మ పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ పండుగలు మతసామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. సహజసిద్ధంగా ప్రకృతిలో దొరికే రంగురంగుల పూలతో అలంకరించి బతుకమ్మను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని అన్నారు. బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసి వారితో కలిసి బతుకమ్మను ఆడారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జని మంజుల మాట్లాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకు నిచ్చే బతుకమ్మ పండుగను తెలంగాణ ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అంతటి విజయలక్ష్మి బాలరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ క్రిష్ణారావు, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, గాంధీ గ్లోబల్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఐ వెంకటేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన...

- బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...




**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం పోలీస్ స్టేషన్ లో సిఐ వెంకటేశ్వరరావు నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్... ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ గూడెం గ్రామం నుండి బీర్ల ఐలయ్య సమక్షంలో భారీగా చేరికలు



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామం నుండి సుమారు 80 మంది బి ఆర్ఎస్ పార్టీ కి చెందిన వారు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. టిఆర్ఎస్ లో జరుగుతున్న అసంతృప్తి వల్ల కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుండడంతో చాలామంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సారి ఆలేరు బీర్ల ఐలయ్య గారిని ఎమ్మెల్యే గా గెలిపించుకుంటామని
తెలిపారు.నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరినమని అన్నారు.

# దివ్యాంగులను మోసం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

దివ్యాంగులకు కేటాయించాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో మంత్రి మల్లారెడ్డి మోసం చేశారు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :**ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లలో దివ్యాంగులకు 5శాతం ఇళ్లు కేటాయించాలని టిఆర్విఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్, మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షుడు బత్తిని బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందట విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 2018 సంవత్సరంలో మంత్రి మల్లరెడ్డి ఎన్నికలలో గెలిచాక దివ్యాంగులకు తప్పకుండా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇస్తామని లిఖిత పూర్వతంగా హామి ఇవ్వడం జరిగింది. అధికారులతో 65 మంది దివ్యాంగులకు వెరిఫికేషన్ చెయ్యడం జరిగింది. 2018 సం. నుండి మొన్నటి వరకు నేను మీకు ఉన్నాను మీకు ఇచ్చే భాధ్యత నాది అంటూ మేము ఎప్పుడు అడిగిన చెప్పేవారు. ఇప్పుడు డ్రా ద్వారా ఇళ్ళు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి డ్రా తీస్తున్నారు. మేము మంత్రి మల్లారెడ్డి పై పూర్తి నమ్మకంతో మేము ఆన్లైన్ లో దరఖాస్తు చేస్తుకోలేదు. ఈ విషయం మంత్రి కి చెప్పుతే నేను ఏమి చెయ్యలేను అంటూ మోఖం చాటేస్తున్నాడు. మాకు తప్పక ఇళ్ళు ఇస్తామని చెప్పిన మంత్రి మల్లారెడ్డి పూర్తి భాధ్యతగా ఉంటూ మాకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాం. మేడ్చల్ నియోజకవర్గం వ్యాప్తంగా 20 వేలకు పైగా దివ్యాంగులు ఉన్నారని వారి కుటుంబాలతో కలిస్తే 70 వేలకు పైగా ఓట్లు ఉన్నాయని, మా కుటుంబాలు తలుచుకుంటే ఎన్నికల ఫలితాలు తారుమారు అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు.నాలుగు సంవత్సరాలుగా మంత్రి నివాసం చుట్టూ తిరిగి మా నెల నెల పించిని పైసలు ఖర్చుల పాలు అయ్యాయని మండిపడ్డారు. ఈ రెండు మూడు రోజులలో స్పందించని ఎడల భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతి శ్రీధర్ వంగ శ్రీనివాస్ రెడ్డి పెద్ద మేతరి రాము, ధనరాజ్, రమేష్, సాయి, శీను,పర్వతోజు బ్రహ్మచారి, అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..

- పిఎసిఎస్ డైరెక్టర్ మద్దెల శశికళ..



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పిఎసిఎస్ డైరెక్టర్ మద్దెల శశికళ అన్నారు. యాచారం మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన పోలమోని నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పిఎసిఎస్ డైరెక్టర్ మద్దెల శశికళ వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.

# మద్దిరాలలో బీఆర్ఎస్ కు ఏకగ్రీవం బోణి

- బీఆర్ఎస్ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపిస్తాం
- మద్దిరాలలో ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న కుల సంఘం



**శుభ తెలంగాణ :** తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రానికి చెందిన మాష్టిని కుల సంఘం 40 కుటుంబాలు తుంగతుర్తి బీఆర్ఎస్ ఏమ్మెల్యే అభ్యర్థి డా.గాదరి కిశోర్ కుమార్ కు మద్దతుగా తమ కుటుంబాలు అందరం కారు గుర్తుకే ఓటు వేస్తామని జిల్లా రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్ సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అంటే ప్రజల నమ్మకం అని, రోజు రోజు పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందంటే ముఖ్యమంత్రి కేసీఆర్, తుంగతుర్తి ఏమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పని తీరుకి నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయని అభివృద్ధిని అతి తక్కువ కాలంలో చేసిన ఘనత బీ ఆర్ఎస్ ప్రభుత్వానిదే అని, ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు చెప్పని పనులెన్నో చేసిందని అన్నారు.ఎన్నికల వేళ ప్రతిపక్షాలు కేవలం తమ ఉనికిని చాటేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని, ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలోలేరన్నారు. జరగబోయే ఎన్నికల్లో తుంగతుర్తి గడ్డ పై మరోసారి బీఆర్ఎస్ జెండా రెపె రెపలాడటం ఖాయమని స్పష్టం చేశారు. ప్రజలందరూ తమ ఓటు హక్కుని వినియోగించుకొని బీఆర్ఎస్ అభ్యర్థి డా. గాదరి కిషోర్ కుమార్ నీ మెజారిటీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాం రెడ్డి,రాములు, నగేష్,గిరి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ సంబరాలు..

**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో శుక్రవారం ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలను నిర్వహించడం జరిగింది. తరగతుల వారీగా విద్యార్థులు బతుకమ్మలను తయారు చేసి ఆటపాటలతో చప్పట్లు కొడుతూ నృత్యాలతో అలరించారు. అందంగా అలంకరించిన వాటిలో ఉత్తమమైన బతుకమ్మకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.జ్యోత్స్న ప్రభ అందజేశారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రిన్సిపల్ సంప్రదాయబద్ధంగా స్త్రీలందరూ తెలంగాణలో ప్రకృతిని ఆరాధించి పూలతో గౌరమ్మదేవిని పూజించే పండుగగా అభివర్ణించారు. ప్రజలందరికీ సుఖ సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.
కళాశాల ఆవరణలో కనుల పండుగ గా జరిగిన ఈ కార్యక్రమానికి సాంస్కృతిక కోఆర్డినేటర్ డాక్టర్ కే.సురేష్



సమన్వయకర్తగా వ్యవహరించగా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ రాకేష్ భవాని, డాక్టర్ రవీందర్, డాక్టర్ శంకర్, డాక్టర్ జహీదాబేగం, డాక్టర్ సునీత, హృదయ రాజు, డాక్టర్ డివి రావు, డాక్టర్ శ్రీనివాసులు, నరేందర్ రెడ్డి, డాక్టర్ ధనరాజ్, సత్యనారాయణ, డాక్టర్ నాగేంద్ర, మంజు, సుభాషిని, సరస్వతి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రిలియంట్ హైస్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**డోర్నకల్ శుభ తెలంగాణ :** డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో బ్రిలియంట్ హైస్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు కారస్పాండెంట్ అప్పారావు, ప్రిన్సిపాల్ అప్సర బేగం ఆధ్వర్యంలో తెలంగాణ బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు అందరూ ఎంతో సంబరంగా జరుపుకునే పర్వదినం బతుకమ్మ పండుగ. ప్రకృతిని పూజించే పండుగగా జరుపుకుంటారు. విద్యార్థినీలు ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడుతూ, కోలాటంలతో సందడి చేశారు. విద్యార్థులు డాన్స్ తో ఆకట్టుకున్నారు. ప్రతినిత్యం పుస్తకాలతో కుస్తీపడే విద్యార్థులు ఆటపాటలతో ఆనందోత్సవంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి, అత్యంత భక్తి శ్రద్ధలతో గౌరీదేవిని పూజించి అందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారు.తొమ్మిది రోజుల పాటు సాగే ఈ బతుకమ్మ పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు చక్కగా ముస్తాబై, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరీదేవిని పూజించి, ఆటపాటలతో సంబరాలు జరుపుకుంటారు. తంగేడు, గునుగు, తామర వంటి రకరకాల పువ్వులతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా పాటలు పాడుతూ వేడుకలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో బ్రిలియంట్ హైస్కూల్ టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అధికారమే ధ్యేయంగా ప్రతి నాయకుడు బూత్ స్థాయిలో పనిచేయాలి

- కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

**చౌటుప్పల్ శుభ తెలంగాణ :**వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారమే ధ్యేయంగా ప్రతి నాయకుడు అన్ని గ్రామాలలో బూత్ స్థాయిలో పని చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం పురపాలక కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కార్యవర్గం, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ,అనుబంధ సంఘాల అధ్యక్షుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఓటర్లను ప్రతిరోజు క్షేత్రస్థాయిలో నేరుగా కలిసి కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. అదేవిధంగా ప్రతి నాయకుడు ఈ 47 రోజులు పార్టీ గెలుపు కొరకు సమయాన్ని వెచ్చించి, కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల శాఖ అధ్యక్షులు బోయ దేవేందర్, బత్తుల శ్రీహరి, కడగంచి వెంకటేష్, మేకల దేవేందర్ రెడ్డి, పన్నాల రాజిరెడ్డి, ఎర్ర విక్రం, నల్లంకి వెంకటేష్ గౌడ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రామన్న వెంటే మేము..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, సతీమణి ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, లక్ష్మీ ప్రసన్న గౌడ్ దంపతులకు పారంధ స్వామి శాలువాతో సన్మానించడం జరిగింది. సాహెబ్ నగర్ విలేజ్ లోని పారంద స్వామి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శ్రీధర్ గౌడ్, కార్తీక్ గౌడ్, పారంద బాలకృష్ణ, రాజు ముదిరాజ్, సరస్వతి, రేవతి, పద్మక్క, శ్రీవాణి పార్టీలో చేరారు. అనంతరం పారంద స్వామి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రామ్మోహన్ గౌడ్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని దీమా వ్యక్తం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సీఎం జగన్ తోనే సాధ్యం

- మళ్ళీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం
- వైసీపీ చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిద్దాం



**నియర్రగొండపాలెం ఇంచార్జి శుభ తెలంగాణ** :యర్రగొండపాలెం మండలంలోని వీరభద్రపురం పంచాయతీ గడ్డమీది పల్లి గ్రామములో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కు గ్రామ ప్రజలు,నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.జగనన్న సురక్ష పథకం ద్వారా వాలంటీర్లు అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన వారందరికీ పథకం అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మంత్రి సురేష్ అన్నారు.యర్రగొండపాలెం మండలం వీరభద్రపురం పంచాయతీ గడ్డమీదిపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమనికి గ్రామంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజలకు అందిస్తున్న సచివాలయ సేవల గురించి ప్రజల ద్వారా ఆరాతీశారు.సచివాల సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించి ప్రజల నుండి మన్నలను పొందే విధంగా విధులు నిర్వహించాలన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల గడప వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నాయి అన్నారు. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారి తనంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి అన్నారు. జగనన్న సురక్ష పథకం అమలులో బాగంగా ప్రతి అధికారి, వాలంటీర్ ప్రతి ఇంటిని దర్శించి ఆ ఇంటిలో సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వారి సమస్యలను మరింత వేగవంతంగా పరిష్కారానికై కృషి చేయాలని సచివాలయం సిబ్బంది, అధికారులను మంత్రి సూచించారు.గ్రామంలో ఇంటింటిని దర్శించి ప్రభుత్వం చేసిన సంక్షేమం గురించి వివరిస్తూ వారి యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏ విధమైన సమస్యలు ఉన్నాయి, వాలంటరీ సచివాలయ సిబ్బంది వ్యవస్థ ఎలా ఉంది సరిగ్గా పని చేస్తున్నారా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తి రెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, ఉప ఎంపీపీ ఆదిశేషు, సర్పంచ్ ఆలేటి ఆశిర్వాదం, కన్వీనర్ ఓబుల్ రెడ్డి, గంజివారి పల్లి సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి,ఎస్సి సెల్ నాయకులు బొమ్మాజి చెన్నయ్య, వెలుగు ఎపిఎం లక్ష్మీరెడ్డి,మండల స్థాయి అధికారులు,సచివాలయం సిబ్బంది, వాలంటరీ లు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు:బాచిన కృష్ణ చైతన్య



**అద్దంకి ఇంచార్జి శుభ తెలంగాణ :** బల్లికురవ మండలం చెన్ను పల్లి సచివాలయం పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అద్దంకి వైసీపీ ఇంచార్జి బాచిన కృష్ణ చైతన్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో సంక్షేమం ముందంజలో ఉందని అన్నారు.అదేవిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి పేదవాడికి ఇంటి వద్దకే వైద్యం రాష్ట్ర ప్రభుత్వం అందించే మహోత్తర కార్యక్రమం భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగడం లేదని అన్నారు. అదేవిధంగా ప్రతి పేదవాడికి నేరుగా ఖాతాలో డబ్బులు జమ చేయడం సంక్షేమాన్ని నేరుగా వారికి అందించడం సచివాలయాల వ్యవస్థ ద్వారా గ్రామంలోనే ప్రతీ కార్యక్రమాన్ని అందిస్తున్నారని అన్నారు 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటిసి, మండల కన్వీనర్,సచివాలయం కన్వీనర్,మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్మన్,వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నా మట్టి- నాదేశం కార్యక్రమం



**ఎర్రగొండపాలెం ఇంచార్జి శుభ తెలంగాణ** :రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ నుండి సేకరించిన మట్టి ని కలశములన్ని కలిపి ఒక పెద్ద అమృత కలిశంలో ఏర్పాటుచేసి కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సందర్భంగా ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ మాట్లాడుతూ జన్మనిచ్చిన నేల తల్లిని స్వచ్ఛంగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన నా మట్టి నాదేశం కార్యక్రమం ఎంతో మహోన్నతమైందని,ఎందరో మహానీయుల త్యాగం ఫలితంగా స్వాతంత్ర్య భారతావని ఏర్పడిందని,ఆ త్యాగమూర్తులను గ్రామ,మండల స్థాయిల నుంచి స్మరించుకోవడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. మండలంలో అన్ని గ్రామాల నుండి సేకరించినటువంటి మట్టి కలశాలను జిల్లా కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తి రెడ్డి, ఈఓఆర్డి ఈదుల రాజశేఖర్ రెడ్డి,సర్పంచి అరుణ బాయి,జిల్లా కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ సాబీర్,మండల పార్టీ కన్వీనర్ ఓబుల్ రెడ్డి, అధికార ప్రతినిధి నరెడ్డి వెంకట్ రెడ్డి,ఎర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మూడ మంచు బాలయ్య, గూడా వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, ఎలకా శీను, రామారావు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయసులో వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం



**పుల్లల చెరువు శుభ తెలంగాణ** :సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు నరాజముల తండా గ్రామపంచాయతీ, నరాజముల తండా గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ శివ లక్ష్మీ మేడమ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాలు చేయటం ద్వారా పుట్టబోయే పిల్లలు బలహీనంగా మరియు పౌష్టికాహార లోపంతో పుడతారని చెప్పటం జరిగింది. అలాగే పుల్లల చెరువు మండలం ఎమ్మార్వో దాస్ సార్ గారు మాట్లాడుతూ సార్డ్స్ సంస్థ వారు పుల్లలచెరువు మండలం మరియు ఎర్రగొండపాలెం మండలం చాలా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చాలా చక్కగా నిర్వహిస్తున్నారని బాల్య వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమని ఇందుకు సహకరించిన వారికి మరియు చేసిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమాణం వేయడం జరుగుతుందని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో సార్డ్స్ సంస్థ కో ఆర్డినేటర్స్ పి గురవయ్య, ధర్మనాయక్ గారు, ఎంపీడీవో సార్, యంఈఓ ఇందిరా మేడం గారు, ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, ఆశ వర్కర్స్ అంగన్వాడి టీచర్స్ గ్రామ సర్పంచ్ సచివాలయం స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా కృష్ణ బ్యూటీ సెంటర్ పదవ వార్షికోత్సవం...



**ఎల్బీనగర్,శుభ తెలంగాణ :**కృష్ణ బ్యూటీ సెంటర్ పదవ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన అభినందన సభలో మనీష్ సోలంకి, సుధ జైన్, వంశీ కృష్ణ మిస్ అసియా, లక్ష్మి, సంధ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెయిర్ పిన్ నుండి లేజర్ తెరిపి వరకు కావలసిన అన్ని రకాల బ్యూటీ ప్రొడక్ట్స్ గత పది సంవత్సరాలుగా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో గల అనేక బ్యూటీ అకాడమీ లకు హెూల్సేల్ ధరలకు అందిస్తూన్న ఏకైక సెంటర్ కృష్ణ బ్యూటీ డ్యూటీ అకాడమీ లకు ఈ సందర్భంగా సర్టిఫికెట్స్ మేమెంటోస్ అందజేశారు.?

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ భారతి హెూలీకేరీ..



**రంగారెడ్డి జిల్లా, శుభ తెలంగాణ :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా భారతి హెూలీకేరీ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న నూతన జిల్లా పాలనాధికారికి అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి, డిఆర్ఓ సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ ప్రమీల, కలెక్టర్ కు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ** :ఇటీవల రోడ్డు ప్రమాదంలో పస్తం.కనకయ్య కుమారుడు వెంకటేష్ మరణించడం జరిగింది. అట్టి కుటుంబం దారిద్రరేఖ దిగువన ఉన్నందున బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆ కుటుంబానికి 1క్వింటా బియ్యం అందించడం జరిగిందని, ఆ గ్రామ బిజెపి నాయకులు మేరెడ్డి.సురేందర్ రెడ్డి తెలిపారు. వెంకటేష్ లేని లోటును ఎవరు తీర్చలేమని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సురేందర్ రెడ్డి తెలిపారు. సహాయంలో హైలీ రమేష్,సైదులు, కోయేటి అనిల్, దారవత్.దేవేందర్, కుటుంబ సభ్యులు కనకయ్య లాలమ్మ ,కళ్యాణి ,సారయ్య నాగయ్య, వీరభద్రం లు పాల్గొన్నారు.

# చంద్రబాబు క్షేమంగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు

**శుభ తెలంగాణ :**చిలకలూరిపేట పట్టణంలో ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలమేరకు దాసరి కాలనీ లో కనదుర్గమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. చంద్రబాబు గారు అనారోగ్యనీకి గురి కావడం తో వారి కి ఆయురారోగ్యాలు కలగాలని, చంద్రబాబు గారి క్వాష్ పిటీషన్ తో అక్రమ కేసులు నుండి కడిగిన ముత్యంలా విడుదల కావాలని కోరుకుంటూ పూజలు చేయడం జరిగింది

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com